మేరీ భారత్ :

# "ఎస్ట్రీరియా"

రచన: వడ్డాది శ్రీరామచంద్రమూర్తి

వద్దంటే వింటుందీ మా ఆవిడ. అందులో మొన్న సెప్టెంబరులో బి. ఏ. పరీక్ష ప్యాసు అయినప్పటినుంచీ అసలే పట్టపగ్గాలు లేకుండా వున్నాయి. వంటొంటే నాల్గు గడియలు, నిద్రపోయే నాల్గు గడియలు మినహా ఇస్తే మిగతా అన్ని వేళలలోనూ, దెయ్యం కథలో, క్రైము (దొంగల) కథలో చదవాల్సిందే. నిమ్నజాతి వుద్యోగం అవడంచేత, 'దస్తు' నిక్కచ్చిచేత, వంటబ్రాహ్మడు లేక పోయాడుకాని, లేకపోతే మా ఆవిడ ఆ నాల్గు గడియలుకూడా దెయ్యం కథలు చదివేదే.

ఆవాళ ఎవరి మొహం చూసానో కాని—బహుః, మా యింటి పక్కనున్న ఆనంద మొహన్ దయివుంటుంది; మనలో మనమాట వాడిమొహం అందంగానూ వుండదు, మోహ నంగానూ వుండదు. అందుకనే వాడికా పేరు ఎవరు, ఎప్పుడు, ఎందుకు పెట్టారో తెలియక కొట్టుకు ఛస్తున్నా—వాడిమొహం అలావుంచి, చెప్పవచ్చిందేమిటంటే,—నేనూ ఆఫీసుకు వెళ్ళగానే మా ఆఫీసరు పిలిచి "ఏం యింత ఆలస్యంగా వచ్చావేం?" అని డబాయించాడు. ఆయన నెత్తిమీద నున్న గడియారం కేసి చూసి "ఆలస్యం అవలేదండి, ఇంకో అయిదు నిమిషాల టైము వుందండి" అనేసరికి ఆఫీసు గడియారాన్ని నాల్గు, నన్ను ఎనిమిది తిట్టి, రాత్రి తెల్లవారూ తానుతంటాలు పడినాఆయనకి సాధ్యంకాని ఓ కాగితాల కట్ట నా నెత్తిని పారేసి "సాయంత్రలోపుగా ఇది పూర్తిచేసి ఇవ్వకపోతే, డొక్క చీరేస్తా" నన్నాడు. కాస్తో కూస్తో డొక్క శుద్ధివున్న తుండా వాడిని కనుక చచ్చి చెడి ఆ ఫైలు సాయంత్రానికి పూర్తిచేసి, యింటికొచ్చి రెండు మెతుకులు నోట్లోవేసుకు పడుకున్నాను.

రాత్రి రెండుగంట లవుతుంది. మా అమ్మ ఏదో సాధించుకొంటూ వచ్చి "ఒరే కాసులూ! దానికి మళ్ళీ 'మిస్ట్రీరియా' వచ్చిందిరా, ఈసారి పేలాపనకూడా వుందిరా లేవరా, లేవరా" అని లేపింది, మిస్ట్రీరియా, హిస్ట్రీరియాకి మా అమ్మ పెట్టిన మారుపేరు. లేచి చూచేసిరికి మా ఆవిడ మొహం అంతా పాలిపోయింది. ఏదో లెక్చరు కొడుతోంది.

"హల్లో, డియరూ! అడుగో భీమసింగు వచ్చేసాడు యిల్లు ముట్టడి వేసారు. వీధి తలుపు పగల గొడుతున్నాడు ... మీరు దూరాన ఉన్నారు. మీరు సహాయానికి రాలేరులెండి—ఫరవాలేదు, యిదుగో పిల్లలు మొదట తర్వాత నేనూ, పిస్తోలు సిద్ధంగా వుందిలెండి...ఢాం, ఢాం—" అని ఏమిటో పేలుతోంది. నాదగ్గర నిజానికి అప్పటికి పిల్లలులేరు, పిస్తోలు లేదు. ఏమిటా దీని తత్వం అని దీపంవేసి చూస్తే నా బల్లమీదున్న 'దెయ్యాలకథ' లలో రాత్రి చదివిన కథ సారాంశమీ మిస్ట్రీరియా ?





# 1957వ సం॥లోని ఒక సంతోషకరమైన దినము 1945 సం॥లోనే ఏర్పాటు చేయుబడినది

"నా బిడ్డల వివాహ ఖర్చులను నేను భరించగలనా?" ఈ ప్రశ్నకు సమాధానము మీరు ప్రస్తుతము ఏమి చేయుదురో దానిమీద ఆధారపడియుండును

కొద్ది మొత్తములను దాచుకొనగలిగేవారు రూ. 5లకు ఒక సర్టిఫికెట్టు నుకొనవచ్చును లేకఒక్కొక్కటి అ. 4 అ. 8, రూ. 1 వంతున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటువారిచేనియమింపబడిన అధికారముపొందిన ఏ ఏజెంటువద్దనైన లేక సేవింగ్సు బ్యూరోలలోను పోస్టాఫీసులలోనుదొరకును

వివాహములు చేయుటవలన డబ్బు ఖర్చు అగును అనేక సంవత్సరములకుముందే జాగ్రత్తతో ద్రవ్యమును కూడబెట్టుటయు కూడబెట్టినధనమును సక్రమముగా వడ్డీకివేసుకొనుటయు మీ బిడ్డలు ఎదిగివారికి వివాహమైన తర్వాత వారి సాంసారిక జీవనములో చక్కని ప్రారంభమునియ్యగలవు

# నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

- ★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
- ★ నూటికి 4¼ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీని మీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
- ★ మూడు సంవత్సరములైనతర్వాత చేరినవడ్డీతో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు.)

AAA 126

ఇంతలో మా అమ్మ 'మిస్టీరియా కాదు, నీ తలకాయకాదు; ఇది గాలితప్ప యింకొకటి కాద'ని చెప్పి పేపబెత్తం పట్టుకొచ్చి నాల్గు బజాయించింది. ఇదే సమయమని చెప్పి, నేను "భీమసింగూ! చచ్చావా! నేను వచ్చాక ఇంకెలా బతుకుతావులే, పట్టుకోండి, పట్టుకోండి" అని ప్రత్యక్ష లంకాదహనం అంతపని చేసాక, మా ఆవిడకి మెలుకవ వచ్చింది. అవాళే మా కృష్ణాస్టోర్సువా రనుగ్రహించి ఇచ్చిన "ఓవల్టీను" టిన్ను విప్పి కాస్తతాగించి సముదాయించాక, మా ఆవిడ ఓ 'కర్టెను లెక్చరు' ఆరంభించింది. "ఏమండీ, అలాంటి మంచి పుస్తకాలు, అన్నీ మీరే చదువుకోక పోతే నాకుకూడా ఇస్తేనేమండీ? నిన్నరాత్రి ఓ కథ చదివాను, ఎంత బాగుందండీ, మీలాగే ఒకాయన జగత్తు మరమ్మత్తుకోసం, నాల్గు రాళ్ళు ఎక్కువొస్తున్నాయని, దేశంకాని దేశానికి కోయవాళ్ళకి సహాయం చేయడానికి వెడతాడు; ఈయనమీద కోపంవచ్చి కోయవాళ్లు దెయ్యాలని వుసికొల్పుతారు. చివరకి ఆయన లేకుండా చూసి ఇంటికి నిప్పెడతారు" అని తను చదివిన కథ ఒప్పచెప్పింది.

దానికేం తెలుసు! ఆ కథ పర్యవసానంగా ప్రత్యక్ష లంకాదహనం అంతపని అవడం, అందులో నేను హనుమంతుడు పాత్ర ధరించడం—మా అమ్మ నేను చదువుకొన్న 'ఫ్రాయిడ్' మొహాన నీళ్ళుచల్లి, "మిస్టీరియా కాదు నీ తలకాయ కాదు, గాలి," అని తన వాదం నెగ్గినట్టు సాహేబు దగ్గరకెళ్లి తావీదు తెమ్మనడం—ఇవన్నీ మా ఆవిడకేం తెలుసు?

చివరకి చెప్పవచ్చిం దేమిటంటే, ఈ సంగతి కూడా తెలిసాక, దెయ్యాల కథలు చదవ వద్దంటే వింటుందీ మా ఆవిడ! అబ్బే, మళ్లీ చదువుకొంది.

## పొడుగుజడల ఉపయోగం




"అన్యథా శరణం నాస్తి"

---

పాతకోత :

"ఔత్తే ఓయువతీ! నన్నిన్నిసార్లు కాదన్నావు కదా? నీకు ఎటువంటి భర్త కావాలో ఓసారి చెపుతావూ, విని సంతోషిస్తాను."

"నాభర్తకు మాంఛి శీలముండాలి; అప్పుడప్పుడు కాస్త మొండితనం ప్రకటించాలి; ప్రపంచంలో ఒహాటోరకమైన పేరుప్రతిష్ట ఉండాలనుకో; ఇంకా, దేవుడు మేలుచేస్తే అందరూ ఆయన్ని వీరపూజ చెయ్యాలి."

'చచ్చాన్రా దేవుడా! ముసలిని అప్పుడే చర్చిల్ సతీమణి పెళ్లాడి కూచుంది. మరేవిటి సాధనం?'